- తెరుచుకున్న పూరీ రత్న భాండాగారం
- చంద్రుడిపైనా నావిగేషన్ వ్యవస్థ : చైనా
- నేపాల్ కొత్త ప్రధానమంత్రిగా కేపీ శర్మ ఓలి
- ఎంత డబ్బు పొదుపు చేస్తే.. అంత మంచి నిద్ర
- పర్యాటకుల బట్టలెత్తుకెళ్లిన పోలీసులు

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 15.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 40 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

సోమవారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 7-19 వరకు. నక్షత్రం: స్వాతి రాత్రి 12-30 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-28 నుంచి ఉదయం 9-06 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-40 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: పగలు 2-49 నుంచి సాయంత్రం 4-34 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఒళ్లు బలిసి దీక్షలు చేస్తున్నరు

## నిరుద్యోగుల ధర్నాపై కాంగ్రెస్ నేత చనగాని దయాకర్ అహంకారపూరిత వ్యాఖ్యలు



హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఆదివారం ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్ట్ చేసి వ్యాన్ ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

# నేడు సెక్రటేరియట్ ముట్టడి

పెద్ద సంఖ్యలో కదులుతున్న నిరుద్యోగులు.. కట్టడికి భారీగా పోలీసుల మోహరింపు

సచివాలయం దారుల్లో భారీ బందోబస్తు.. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు

- ఉస్మానియాలో మళ్లీ పోలీసుల దౌర్జన్యం
- తెల్లవారుజామునే హాస్టళ్లలోకి చొరబాటు
- అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో శనివారం రాత్రంతా పాటలు, నినాదాలతో ఆందోళన
- ఆదివారం అదుపులోకి..స్టేషన్లకు తరలింపు
- దిల్‌సుఖ్‌నగర్‌ను చుట్టుముట్టిన బలగాలు
- అభ్యర్థులు రోడ్లపైకి రాకుండా కట్టుదిట్టం

హైదరాబాద్, జూలై 14 (నమస్తే తెలంగాణ)/ హైదరాబాద్ సిటీబ్యూరో/ ఉస్మానియా యూనివర్సిటీ/ ఎల్బీనగర్/చిక్కడపల్లి: ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో సోమవారం తలపెట్టిన రాష్ట్ర సచివాలయం ముట్టడిని జయప్రదం చేయాలని నిరుద్యోగులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు నిరుద్యోగులు సిద్ధమయ్యారు. న్యాయమైన డిమాండ్లు నెరవేరేదాకా ఆందోళనలను కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ నిరసనలను ఉధృతం చేస్తున్న నిరుద్యోగులను కట్టడి చేసేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు 2వ పేజీలో

## రోడ్డెక్కితే ఏం లాభం!

మంత్రులకు చెప్పుకోండి.. పరిష్కరిస్తరు



- నిరుద్యోగులతో చర్చలకు సిద్ధంగా ఉన్నాం
- గౌడన్నల కృషివల్లే అధికారంలోకి కాంగెస్
- ఈత, తాటి వనాలను భారీగా పెంచుతాం
- మహేశ్వరంలో న్యూయార్క్‌ను తలదన్నే సిటీ నిర్మిస్తాం: ముఖ్యమంత్రి రేవంత్ › 3
- పరిహారం నిధుల విడుదలకు సీఎం ఆదేశం

## డీఎస్సీ వాయిదా వేయబోం



- నోటిఫికేషన్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తం › 3
- త్వరితగతిన ఉద్యోగాలు ఇవ్వడమే మా లక్ష్యం
- 5-6 వేల పోస్టులతో త్వరలో మరో నోటిఫికేషన్
- స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి



- నిరుద్యోగులపై అనుచిత వ్యాఖ్యలను రేవంత్ వెంటనే వెనక్కి తీసుకోవాలి › 2
- 8 నెలల్లో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు
- నాలుగు నెలల్లో 2 లక్షల జాబ్స్ ఎలా ఇస్తరు?
- ప్రభుత్వాన్ని వదిలిపెట్టం.. నిలదీస్తం: కేటీఆర్

## నిరుద్యోగులు సంఘ విద్రోహులా?



- ఎన్నికల హామీలు తప్పడం వల్లే పోరాటం
- ఇనుప కంచెలు వేసి.. ముందస్తు అరెస్టులా?
- అణచివేత చర్యలు, బెదిరింపులు సరికాదు
- అభ్యర్థుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి › 3
- సీఎంకు మాజీ మంత్రి హరీశ్ బహిరంగ లేఖ



# మోనార్క్ వైఖరి వల్లే..

- దుందుడుకుతనంతోనే సమస్య
- ఆరు నెలల్లోనే ఇన్ని ఆందోళనలా?
- కాంగ్రెస్ పార్టీ పరువు పోతున్నది › 3
- పరిపాలన చేతకాదన్న అభిప్రాయం
- సీఎం రేవంత్‌రెడ్డిపై సీనియర్ల కుతకుత
- అసలు కాంగ్రెస్ నేతల మండిపాటు
- రాష్ట్ర పరిస్థితులపై అధిష్ఠానం ఆందోళన

*రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్నా ప్రభుత్వ పనితీరు పట్ల ఏ వర్గమూ సంతృప్తిగా లేదు. ప్రభుత్వం పట్టాలు ఎక్కలేదని, పాలన గాడిలో పడలేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది.*

*ఒకవైపు నిరుద్యోగులు, మరోవైపు రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. వేళాపాలా లేని విద్యుత్తు కోతలు.. తాగు నీటి సమస్యలు.. అదుపు తప్పిన శాంతిభద్రతలు.. మహిళలు, చిన్నారులపై లైంగికదాడులు, భూ, ఆస్తి తగాదాలు, హత్యలు, కిడ్నాపులు కలవరపెడుతున్నాయి.*

*ఈ రకమైన పరిస్థితి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ లేదని సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. ఆరు నెలల స్వల్ప వ్యవధిలోనే ప్రభుత్వం పట్ల ప్రజల్లో చెడ్డ పేరు వచ్చిందని, అప్పుడే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని వాపోతున్నారు.*

*ఈ పరిస్థితికి సీఎం రేవంత్‌రెడ్డి అనుభవరాహిత్యం, మొండివైఖరి, ఎవరినీ విశ్వాసంలోకి తీసుకోని అహంభావ వైఖరి కారణమని అసలు కాంగ్రెస్ (ఏసీ) నేతలు వాపోతున్నారు. దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడితే, ఎన్నికల హామీలను గాలికి వదిలేసి, సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి సమయాన్ని రాజకీయాలకే కేటాయించి, కక్షసాధింపు చర్యలు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడానికి కనబరస్తున్న శ్రద్ధ పాలనపై కేంద్రీకరించడం లేదని అసలు కాంగ్రెస్ నేతలు ఆందోళన చెందుతున్నారు.*

**నాడు:** నిండుకుండలా కళకళ..



సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిరుడు ఈ సమయానికి గోదావరి జలాలతో కళకళలాడింది. బీఆర్ఎస్ హయాంలో ఈ రిజర్వాయర్‌ను నింపి వందల చెరువులు, చెక్‌డ్యామ్‌లు నింపేవారు. దీంతో భూగర్భ జలాలు పుష్కలంగా ఉండి ఈ ప్రాంత రైతులు పుష్కలంగా పంటలు పండించారు.

**నేడు:** వట్టిపోయి వెలవెల..



కాంగ్రెస్ సర్కారు గోదావరి జలాలను ఎత్తిపోయక పోవడంతో రిజర్వాయర్ ప్రస్తుతం కళతప్పింది. 50 టీఎంసీల సామర్థ్యం కలిగిన మల్లన్నసాగర్ డెడ్‌స్టోరేజీకి చేరింది. వానకాలం ప్రారంభమై నెల గడుస్తున్నా భారీ వర్షాలు కురవకపోవడం, రిజర్వాయర్‌లో నీరు లేకపోవడంతో సాగుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు.

## మేడిగడ్డ నీళ్లివ్వొచ్చు

- బరాజ్‌లో 40 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం
- ప్రస్తుతం నాలుగు మోటర్లు నడుపొచ్చు
- ప్రాజెక్టులు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి › 9
- కాంగ్రెస్ ప్రభుత్వం పట్టింపులకు పోకుండా వెంటనే మోటర్లు ప్రారంభించాలి: హరీశ్‌రావు



## మరో రైతు బలవన్మరణం

- పెట్టుబడుల కోసం 4 లక్షల అప్పు
- దిగుబడి రాక అప్పు తీరక మనస్తాపం
- పురుగుల మందు తాగి ఆత్మహత్య › 12

## కర్ణాటకలో బస్సు చార్జీల మోత!

- ఏకంగా 20% మేర పెంపు?
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- కేఎస్ఆర్టీసీ చైర్మన్ శ్రీనివాస్
- గత నెల పెట్రోల్, డీజిల్‌పై పన్నును 4 శాతం పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates


| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 70 | Ex Farm Live Bird kg 110 | Dressed with Skin kg 191 |
| | Retail Live Bird kg 132 | Skin Less kg 218 |

Conditions Apply.

Issued in the interest of consumers


## ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు బాధ్యుడు రేవంతే

- 7 నెలల్లో 58 మంది బలవన్మరణం
- ఏటా రూ.12 వేలు ఇంకెప్పుడిస్తరు?
- సంక్షేమ బోర్డు హామీని మరిచారా?
- అసెంబ్లీ సమావేశాల్లో వీటిని పెట్టాలి
- లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తాం
- టీఏటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య



హైదరాబాద్, జూలై 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని బీఆర్‌టీయూ అనుబంధ సంఘం తెలంగాణ ఆటో, మోటర్ డ్రైవర్స్ యూనియన్ (టీఏటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఆటోడ్రైవర్లకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారం చేపట్టి ఏడునెలలు దాటినా వాటి ఊసెత్తకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో 58 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలకు › 5వ పేజీలో



## పింఛన్ల రికవరీలపై వెనకడుగు!

**మార్గదర్శకాలు వచ్చేవరకు చర్యలొద్దు**

హైదరాబాద్, జూలై 14(నమస్తే తెలంగాణ): అనర్హుల పేరుతో ఆసరా పెన్షన్లను రికవరీ చేయాలన్న నిర్ణయంపై ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కు తగ్గింది. దీనిపై స్పష్టమైన మార్గదర్శకాలు వెలువడే వరకు ఎటువంటి నోటీసులు జారీచేయడం కానీ, రికవరీ చర్యలు చేపట్టడం కానీ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులను ఆదేశిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. సంక్షేమ పథకాల ద్వారా అనర్హులు › 5వ పేజీలో

# ప్రీలాంచ్ మోసం 100 కోట్లు!

- టవర్లలో ప్లాట్లు మీవేనంటూ వసూళ్లు
- 18 నెలల తర్వాత రద్దు చేసుకోవచ్చు
- 8 శాతం వడ్డీ తిరిగి ఇస్తామని హామీ
- బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి

**బిచాణా ఎత్తేసిన అర్బన్‌ఉడ్ రియల్టీ సంస్థ**

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 14 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో సొంతిల్లు ఉండాలనే మధ్య తరగతి ప్రజల కలను ఆసరాగా చేసుకొని పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రీ లాంచ్ అఫర్ల పేరిట భారీ మోసాలకు పాల్పడుతున్నారు. ప్రాజెక్ట్ ప్రారంభమయ్యే సమయంలోనే కొంత ,మొత్తం డబ్బు ఇస్తే ధర తగ్గుతుందనే ఉద్దేశంతో ఫ్లాట్లు బుక్ చేసుకున్న వారిని నట్టేట ముంచుతున్నారు. హైదరాబాద్ సీసీఎస్‌లో ఇప్పటికే పలు సంస్థలపై కేసులు ఉండగా, తాజాగా మరో కేసు నమోదైంది. సుమారు రూ. 100 కోట్ల వరకు మోసం జరిగినట్టు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మార్కెటింగ్ ఏజెంట్ల ద్వారా జూబ్లీహిల్స్‌లో కార్యాలయం నిర్వహిస్తున్న అర్బన్‌ఉడ్ రియల్టీ ఎల్ఎల్‌పీ సంస్థ ఎండీలు శ్రీనివాస్ మేక, గగన్‌దీప్ సింగ్ కోహ్లి, మేనేజర్ వెంకటేశ్ కొందూరిలను సోమాజిగూడకు చెందిన మెట్టు శశిభూషణ్‌రెడ్డి కలిశాడు. ఈ సంస్థ శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ › 5వ పేజీలో



# డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం

- అమెరికా మాజీ అధ్యక్షుడిపై కాల్పులు
- ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఘటన
- కుడి చెవికి తాకుతూ దూసుకెళ్లిన బుల్లెట్
- ప్రాణాలతో బయటపడ్డ డొనాల్డ్ ట్రంప్
- కాల్పుల్లో ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు
- దుండగుడిని మట్టుబెట్టిన సీక్రెట్ సర్వీస్

**ఘటనను ఖండించిన ప్రపంచ దేశాలు** › 7